# పరిచయం కోసం

## శ్రీ బులుసు వెంకట రమణయ్య

ఇప్పుడు ప్రభుత్వం ప్రజలది; గాని మొన్న మొన్నటివరకూ ప్రభుత్వం ప్రభువుల చేతుల్లోనే వుండేది. గడచిన శతాబ్దంలో సంగతి యిక వేరుగా చెప్పనక్కరలేదు.

ఇప్పుడు రాష్ట్రానికి ప్రధానాధికారి అయిన గవర్నరు రాష్ట్రం నలుమూలలూ తిరుగుతూ వుండడం, ప్రజలకు సలహాలు యివ్వడం, కొత్తవాటికి పునాదులు వెయ్యడం, తయారైన వాటికి ప్రారంభోత్సవాలు జరపడం పరిపాటి అయినది. ప్రసిద్ధమైన పట్నాలకే కాకుండా మారుమూలల వున్న పల్లెలకు కూడా వెళ్ళడానికి గవర్నరు ఏమాత్రమూ సంకోచించడం లేదు.

అప్పట్లో జిల్లా కలెక్టరు ఏదైనా వూరికి రావడం అంటే మహా అట్టహాసంగా వుండేది. కలెక్టరు వస్తాడనగా వారం రోజుల ముందు నుంచే కావలసిన యేర్పాట్లన్నీ మహా ఘనంగా జరిగేవి! కలెక్టరు వచ్చి తిరిగి వెళ్ళిపోయేదాకా గ్రామాధికారుల ప్రాణాలు నిలిచేవి కాదు; గుండెలు 'బితుకు బితుకు' మంటూనే వుండేవి.

అప్పుడు జిల్లాబోర్డుల అధికారాలు పూర్తిగా కలెక్టర్ల చేతుల్లోనే వుండడం వల్ల—కలెక్టరు వచ్చి క్యాంపు చేసే వూళ్ళకు మంచి సౌకర్యాలు కలిగేవి. అంటే వారి కారు నిరాఘాటంగా వూళ్ళు చేరుకోడానికి—రహదారులు లేని వూళ్ళకు రహదారులు ఏర్పడేవి; రహదారులు వున్న వూళ్ళకు అవి కొత్త రోడ్లవలె మరమ్మత్తు చేయబడేవి.

★

ఇక గవర్నరు సంగతి చెప్పనక్కరలేదు. ఆయన సాధారణంగా రాజధానిని విడిచి యెక్కడికీ రావడమే వుండదు.

రాష్ట్రగవర్నరు తక్కిన కాలం అంతా మద్రాసులోనే వుండి—వేసవిలో మాత్రం నీలగిరికి వెళ్తూ వుండడం అలవాటు. తక్కిన వూళ్ళకు వెళ్ళడమనేది వుండదు. శంకుస్థాపనలకూ, భవనాలు మొదలైనవి తెరవడానికీ, ఆయా శాఖల్లోని వుద్యోగస్థులే బాధ్యత వహించేవారు. ఎవరో ఒకరు కార్యం జరిపించేవారు. దానికి యింత ఆర్భాటమూ వుండేది కాదు.

తప్పనిసరి అయితే—ఎవరైనా మహారాజులు మహా నిర్బంధించే సే—ఆ మహారాజులు చేసే సన్మానం అందుకోవడంకోసం తమ పాలన కాలంలో ఒకటి, రెండు సార్లు గవర్నరు యితర పట్నాలకు వెళ్ళడం జరిగేది.

గవర్నరు ఎక్కడికి వెళ్ళిపోవడానికి ఆయన నిర్వహించవలసిన కార్యభారమే కాకుండా మరికొన్ని కారణాలూ వున్నాయి.

గవర్నరు బయలుదేరాలంటే ఒక ఊరు బయలుదేరవలసినంత తతంగం వున్నది. ఆయనతోపాటు కుటుంబమూ, నౌకర్లూ, చాకర్లూ, వుద్యోగస్థులూ — వీరందరికీ ఒక ప్రత్యేకపు రైలుబండి కావాలి. వీరి బసలకు ఎన్నో భవనాలు కావాలి! ఇంత పరివారంతో మాటిమాటికీ బయలుదేరాలంటే సులభమైన పని కాదు.

ఆ కాలంలో గవర్నరు—వైస్రాయివంటి ప్రభువులు యెక్కడికి బయలుదేరినా, తగిన బందోబస్తుతో వెళ్ళాలి. రైలు ఆగే స్టేషనులలో గవర్నరుగారు ప్రయాణం చేసే సెలూనుకు యిటూ అటూ ఫర్లాంగుదూరంలో ఎవ్వరూ వుండకూడదు. బసచేసిన చోట కూడా అలాగే; అందుకు తగినట్లుగా రిజర్వు పోలీసు కాపలా! ఇలాంటి కాపలాలు లేకపోతే ప్రభుద్రోహుల మూలంగా ఏమైనా ప్రమాదం సంభవించవచ్చునని అధికారుల అనుమానం.

అందువల్ల గవర్నరువంటి రాజప్రతినిధులు ఏనగరానికైనా వెళ్ళడమనేది జరిగితే—ఆ వూరు ఎంతో అదృష్టం చేసుకున్నదనీ, అక్కడి వారు ఎంతో చరితార్థులనీ తలచబడేది.

## 2

విజయనగరం మహారాజులుంగారు—శ్రీ ఆనంద గజపతి ప్రభువు ఒకసారి చెన్నపట్నం వచ్చినప్పుడు గవర్నరు వెన్‌లక్ ప్రభువును దర్శించి, ఆయన పరిచయం చేసుకున్నారు. ఒకసారి విజయనగరం వచ్చి తమ కోటనూ, తమ రాజధానినీ పావనం చెయ్యాలని కోరినారు. గవర్నరు వెన్‌లక్ ప్రభువు మారుమాట చెప్పడానికి అవకాశంలేక "సరే!" అని అంగీకరించడమూ జరిగినది!

మహారాజులుంగారు తమ రాజధానికి వచ్చి ఆ సంగతి ఎంతో సంతోషంతో తమవారికందరికీ తెలియజేశారు.

ఇక నేముందీ? గవర్నరు ప్రభువుకు ఘనంగా స్వాగతం యివ్వడానికి రాత్రింబగళ్ళు బ్రహ్మాండంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రధానమైన వీధులన్నీ చక్కగా అలంకరింపబడుతున్నవి. అక్కడక్కడ శిల్పచాతుర్యాన్ని వెల్లడిచేస్తూ, స్వాగత తోరణాలు నిలపబడుతున్నవి. పనివున్నా, లేకపోయినా ఉద్యోగస్థులందరూ ఇటూ అటూ రాకపోకలు సాగిస్తున్నారు.

మహారాజులుంగారు నగరాలంకరణమూ, బసల యేర్పాట్లూ, భోజన వసతులూ, స్వాగత మహోత్సవం మొదలైనవాటికి వేర్వేరుగా ఉద్యోగస్థులను నియమించారు. తాము స్వాగతపత్రం యేలాగు తయారుచెయ్యవలసినదీ, గవర్నరుగారికి ఎవరెవరి పరిచయం కలుగజేయవలసినదీ ఆలోచించుకోసాగిరి.

గొప్ప విద్యావేత్తలూ, సంఘసేవాపరులూ అయిన పురప్రముఖులను పరిచయం చేద్దామని ప్రభువుల సంకల్పం. అందుకోసమని ఆయన స్వయంగా ఒక పెద్ద పట్టీని తయారుచేసి, చర్చింప పూనుకొన్నారు. ఆవిధంగా తర్జనభర్జనలు చేసి చూస్తే వేళ్ళమీద లెక్కింపతగినవారు మాత్రమే మిగిలారు.'

కానైతే గవర్నరు ప్రభువు తన ప్రార్థనను త్రోసిరాజనక, అభిమానంకొద్దీ రావడానికి అంగీకరించినంత మాత్రాన — స్వాతంత్ర్యం అవలంబించి, తాను అందర్నీ విచక్షణ లేకుండా పరిచయంచేస్తే ఆయన ఏమనుకుంటారు? ఒకవేళ గవర్నరు అనిష్టాన్ని సూచిస్తే అంతకంటే తనకు అవమానం యింకేమి వుంటుందీ?

(మిగతా 62 వ పేజీలో)



బహిష్టు!

ఎంతికాలం నుంచి నిలిచి పోయినా "కుమారి" (మాత్రలు) క్రమంగా తిరిగి జారీచేయును. Plain రు. 3/- Special రు. 5/- Extra Special రు. 8/- (వి. పి. అదనం)

Mrs. P. DEVEE, F. D. S. (M. A.),
Calcutta-40.

ఈ క్రిందిచోట దొరకును :

INDO MEDICAL SUPPLIES,
29, Vaidyanatha Mudali St.,
G.T., Madras.

## పరిజ్ఞానమూ బాధే

"నేను ఎవ రేమి ఆలోచిస్తున్నారో యిట్టే చెప్ప గలను. ముఖం చూసి ఒకడు నా గురించి ఏమనుకుంటు న్నాడో తెలుసుకో గలను" అన్నా డొకడు.

"కానీ, అలా తెలియడంలో నీకు బాధ కలగదూ?" అన్నాడు మరొకడు.

వున్నాయి. వీ రందరికన్న శ్యామలా దేవి ఆకృతి వర్ణించ లేనిది.

"ఎందుకు లేదూ? ప్రతి పాపానికీ ఫలితం యిన్నాళ్లు అని ఉంటుంది. తెలియక చేసిన తప్పు యిది. తరువాత ఆ పిల్లే పశ్చాత్తాప పడింది. మార్జాల శాస్త్రంలో శాపాన్ని వరంగా మార్చే అధికారం మాత్రం మూర్ధులకు మాత్ర ముంది. ఆ పిల్లే ఆలోచించింది. "నా పిల్ల ఎలాగా పోనే పోయింది. ఆ విడ సంతానవతి కాకపోతే నాకు వచ్చే లాభ మేమిటి? అదీగాక యీ పిల్ల కావాలని చేసిన పాపం కా దిది. ఏమైనా చేసిన పాపానికీ, పెట్టిన శాపానికీ తిరుగు వుండ కూడదు. పదహారు రోజుల నా పిల్లను చంపిన పాపం ఆవిడ పదహారేళ్ళు అనుభవిస్తుంది. ఈ శిక్ష చాలు" అని శాపం మార్చింది."

"అయితే గండు పిల్లి తాతా! పదహారేళ్ళూ పోయాయి కదూ?" అని అడిగింది ఉడుత బుడత.

"బుద్ధిమంతుడివిరా, పుత్రా మంచి ప్రశ్నే అడిగావు. సరిగ్గా యివాళతో అయిపోయింది!" బాలమందిరం పక్షు లన్నీ ఆనందంతో రెక్కలు చప్పుడు చేశాయి. పాలిళ్ళూ గబ్బిలాలూ మాత్రం భయంతో తమ పిల్లల్ని దగ్గరకు తీసుకొన్నాయి. శ్యామలా దేవి కళ్ళల్లో ఆనంద బాష్పాలు ఆ వెన్నెలలో వెన్నముద్దల మతాబా పువ్వుల్లా రాలేయి.

అక్కడితో అయిపోలేదు. మాట స్థిరంలేనిమానవులకన్నా మందిబుద్ధులు మన మార్జాలాలు. పిల్లి పిల్ల తల్లి అనేక మంతులు పెట్టింది. మహారాణి గుండె 'ఝల్లు' మంది.

"చచ్చిపోయిన పిల్లి పిల్లను పాతి పెట్టిన చోట అరు పెద్ద వెలగ చెట్లు మొలిచాయి. దాని చివర రెండే రెండు పళ్లు. అందులో ఎడమచేతి వైపు పండు తింటే చుక్కలు సహా లెక్క పెట్టగలిగే ఎక్కువ రోజులు బ్రతికే, చక్కని చుక్క పుడుతుంది" ఉడుతలూ, బాతులూ, చిలుకలూ అన్నీ సంతోషంగా అరిచేయి.

"కుడివైపు పండు తింటే?"

"శవాలను సహా సజీవం చేసే శాస్త్రజ్ఞుడు జన్మిస్తాడు. అయితే అతని ఆయుర్దాయం యిర్వై పేళ్ళ వరకే" అంది వృద్ధ మార్జాలగ.

(సశేషం)

**రత్నపురుషలేహ్యం**

బంగారు చేర్చబడినది మేహము నిశ్శక్తి. అత్యుష్ణము, కుష్ఠ నష్టము పాలు మాలిక కాళ్ల తీపులు, ఇతర నరములకు సంబంధించిన వ్యాధులు, మూత్రవ్యాధులు మొదలగు వానిని హరించి బలమును, కాంతిని ఇచ్చును. రెండు డబ్బాలు చాలును.

20 తు డబ్బా రు. 3-12-0 వి పి 1/-

ఇండియన్ మెడిసన్ హౌస్,

లక్ష్మీటాకీసు రోడ్డు-విజయవాడ-2

# పరిచయం....

(19 వ పేజీ తరువాయి)

ఇలాగు నిర్ణీతమైన పద్ధులో ముఖ్యులమని అనుకొంటున్న కొగసమనుష్యుల పేర్లే పడలేదు. రాజబంధువుల్లో ప్రధానులైనవారు కూడా పద్దుకు ఎక్కలేదు.

అలాంటివాళ్ళకు చాలా నిరుత్సాహం కలిగింది. ప్రభువులు కొందరికి గవర్నరుగారి కియ్యబడే విందులో పాల్గొనడానికి అవకాశం యిచ్చి వారికి వున్న అసంతృప్తిని తొలగించారు.

## 3

విజయనగరంలో వున్న సంపన్న వైశ్య కుటుంబాలలో పేర్గ వారి కుటుంబం పేరు పడినది. రామమూర్తి సెట్టిగారు ఆ కుటుంబం పేరుప్రతిష్ఠలను వృద్ధిపొందించారు.

ఆయన కొన్ని లక్షలకు అధికారి; చుట్టూ పట్ల ఎక్కడా మిల్లులులేని — సమయంలో మిల్లుల పేరకూడా సామాన్యులకు తెలియని కాలంలో ధాన్యం మిల్లులూ, చెరుకు సెనగ మిల్లులూ స్థాపించి కొన్ని వందల జనానికి ఆధారం కల్పించిన ప్రజాహితైషి! సత్రాలు స్థాపించి నిరంతాన్నదానం సాగించిన ధర్మమూర్తి! విద్యాలయాలనూ, యాచకులనూ ఎక్కరించిన వదాన్యుడు! అర్థనలో దమ్మిడీలు నుంచీ లెక్క చేసి, త్యాగంలో గూపాయీలను దమ్మిడీలవలె విసిరివేసిన ఉదారుడు. ప్రసిద్ధి పొందిన పురప్రముఖుల్లో అగ్రేసరుడు. విశేషించి మహారాజులుంగారి అభిమాన పాత్రుడు!

అయితేనేం? రామమూర్తి సెట్టిగారి పేరు మహారాజులుంగారి పద్దుకు ఎక్కలేదు.

ఎలా ఎక్కుతుంది?

పద్దులో పేరు పడడానికి వ్యక్తిగతాభిమానంగాని, సంపదగాని, దానధర్మాలుగాని అర్హతలు గావు. గొప్ప విద్యావేత్త అయినా కావాలి; ప్రసిద్ధుడైన సంఘసంస్కర్త అయినా కావాలి; సాటిలేని ప్రజాసేవకుడైనా కావాలి, గవర్నరు పరిచయం కావాలంటే.

తన పేరు పద్దులో పడనందుకు ఆయన చాలా కించపడ్డాడు. ఎలాగయినా—గవర్నరు గారి పరిచయం సంపాదించి, ఆయన కరచాలన భాగ్యం పొందాలనే అభిలాష రామమూర్తిశెట్టిగారికి ఎక్కువైనది.

తన పేరు పద్దులో పడలేదని తెలిసిన వెంటనే ఆయన తన హితైషులూ, విద్యావేత్తలూ గురువులూ అయిన గామావతారంగారి ఇంటికి సలహాకోసం గబగబా వెళ్ళాడు.

రామావతారం గారు సాధారణ వ్యక్తి గాదు. అసాధారణ మేధావులు. అసలు ఆయన పేరు రామావతారం గారు కానే కాదు. రామానుజాచార్యులుగారి పేరే ఆయన పేరు. కాని ఆయన ధర్మ సహాయతవల్లనూ, ప్రతిభ వల్లనూ, పౌరులకు ఆయనయందు గల భక్తి విశ్వాసాలవల్లనూ 'రామావతారం' అనే పేరు ప్రసిద్ధమైనది. ఆయనయెడల మహారాజులుంగారికి గొప్ప గౌరవం.

శెట్టిగారు తనవద్దకు యెందుకు వచ్చినదీ—ఆయన వెంటనే గ్రహించారు. ఆయన కోరికలోని సాధక బాధకాలను వివరించి చెప్పి, ఊరడించదలచారు. కాని శెట్టిగారి పట్టుదల ముందు తన మాటలు యేమీ పని చేసేటట్టు ఆయనకు తోచలేదు.

రామావతారంగారు క్షణం ఆలోచించారు. ఏదో ఉపాయం చటుక్కున స్ఫురించింది.

'అయితే సరే లెండి! రేపు ఉదయం రండి. ఇద్దరమూ ప్రభువులవారికి మనవి చేసుకుందాము' అన్నారు.

ఆమాటతో శెట్టిగారికి నిరాశ ఎక్కువయింది. వీలుంటే ప్రభువులు తన పేరు పట్టాలో చేర్చేవారే! ఇక అలాంటప్పుడు వారిని దర్శించి మాత్రం ఏమి ప్రయోజనం? ప్రభువుల అభిప్రాయం మార్చడం ఎవ్వరితరం? అయినా గురువుల మాటప్రకారం జరిగించాలనే అనుకొని 'తమరు ఏదో మార్గం యోచించాలి. అవసరమయితే యీ విషయంలో ఎంత డబ్బు ఖర్చు పెట్టడానికయినా సిద్ధంగా వున్నాను' అని ఆయన అన్నారు.

రామావతారంగారు మరేమీ బదులు చెప్పడం లేదు.

## 4

మర్నాడు ఉదయం రామావతారం గారూ రామమూర్తి శెట్టిగారూ ప్రభువుల దర్శనానికి వెళ్ళారు.

ప్రభుదర్శనం సులభంగానే లభించింది.

మహారాజులుంగారు శెట్టిగారిని చూస్తూ 'ఏమి రామమూర్తీ! యిలా వచ్చావు?' అని ప్రశ్నించారు.

'చిత్తం ప్రభూ! గవర్నరుగారి దర్శనానికి....'

"పరిచయం అను; దర్శనమేమిటి? ఆయన కారులోనో — బగ్గీలోనో వెళ్తూవుంటే వూరందరూ దర్శించుకోవచ్చును గదూ?"

"చిత్తం చిత్తం. అదేనండి! ప్రభువులకు మనవి చేద్దామని....'

"ఓహో! మాకు శిఫారసు చెయ్యడానికి గాబోలు, శ్రమ పెట్టి గురువుగారిని తీసుకు వచ్చావు!" అన్నారు మహారాజులుంగారు నవ్వుతూ.

"గురువుగారే ప్రభువుల దర్శనానికి రావాలని చెప్పగా వచ్చానండి! ఇంతకూ ప్రభువుల దర్శనం చేసుకోవడంకంటె మావంటివాళ్ళకు కావలసిన దేమున్నది?"

"సరేలే! మీ గురువుగారికి వర్తమానం పంపాలని మేము ఇప్పుడే అనుకుంటున్నాం. యింతలో వారే దయచేశారు. మంచిదే అయినది. వారూ, మేమూ కలిసి ఆలోచిస్తాంలే; నీవు వెళ్ళవచ్చును" అన్నారు ప్రభువులు.

రామమూర్తి శెట్టిగారు శెలవు తీసుకొని వెళ్ళినారు; తన కోరిక నెరవేరగలదనే ధైర్యం అతనికి యిప్పుడు కలిగినది.

తర్వాత జరగవలసిన యేర్పాట్లనుగురించి మహారాజులుంగారూ, రామావతారంగారూ ఆలోచనలు చేసి, ఒక పథకాన్ని ఏర్పాటు చేశారు.

తర్వాత ప్రభువులే అందుకున్నారు—

"మరి రామమూర్తి సంగతి యేమిటి?"

"నాకూ ఏమీ తోచలేదు; అందుకోసమే ప్రభువుల దర్శనానికి తీసుకొని వచ్చాను. పోనీ సంఘసేవకన్నా పాటుపడుతున్నాడని చెప్పడానికి అవకాశం కనిపించడంలేదు" అని అన్నారు రామావతారంగారు.

"ఇంకా వారం రోజులు టైమున్నది. ఈ వ్యవధిలో అతను ప్రజాహిత సంస్థను దేనినైనా నెలకొల్పేటట్లు చూడండి. దానికి గవర్నరుగారి పేరుపెట్టి — వారిచేతనే తెరిపించవచ్చును."

"ప్రభువుల ఆలోచన చాలా అద్భుతంగా ఉన్నది. ఈ విషయంలో ఎంతయినా ఖర్చు చెయ్యడానికి శెట్టిగారు సిద్ధంగా వున్నారు. దీనివల్ల అతని కోరిక నెరవేరడమే కాకుండా పేరూ శాశ్వతంగా నిలబడుతుంది."

"కాని ఒక్కసంగతి! ఈ పని రహస్యంగా జరగాలి. ఎవరు, ఎందుకోసం నెలకొల్పుతున్నారో యెవ్వరికీ తెలియకూడదు. తెలిస్తే—పోటీకి మరికొందరు యీ పద్ధతిని అవలంబిస్తారు. దానివల్ల రసాభాస అవుతుంది. రామమూర్తి స్వయంగా యీ పనిలో దిగకూడదు. మీరే బాధ్యత వహించి జరిపించడం మరీ మేలు."

"చిత్తం, చిత్తం. ప్రభువుల ఆజ్ఞకు బద్ధుణ్ణి" అంటూ రామావతారంగారు ప్రభువుల వద్ద శెలవు తీసుకుని వెళ్ళారు.

వెంటనే ఆయన రామమూర్తి శెట్టిగారిని కలుసుకొని ఏమి చేయవలసినదీ నిర్ణయించారు.

వారం రోజులే గడువు.

ఈ స్వల్పకాలంలోనూ శ్రీ రామావతారం గారి పర్యవేక్షణకింద—విజయనగరం పార్కు చెరువుకు పడమటివైపున విశాలంగా వున్న ఖాళీ స్థలంలో చిన్నదైనా— ఒక అందమైన భవనం తయారైనది.

దానికి నాలుగువైపులా వుండే ప్రదేశం చాలా అందంగా తయారుచెయ్యబడింది. ముందువైపున చక్కని రోడ్డు—దానికి రెండు వైపులా బారుగాడుగునా రకరకాల పూల మొక్కలతో వున్న మట్టిగోలెములు నిలప బడ్డాయి. అది యెవరు నిర్మించినదీ, ఎందుకు అంత శీఘ్రంగా నిర్మించినదీ, ఎందుకోసం నిర్మించినదీ యెవ్వరికీ తెలియదు. ఆ పని జరుగుతున్నప్పుడు రామావతారంగారు రెండు మూడు సార్లు రావడంచేత ఆయనకు ఈ సంగతి తెలిసి వుండాలని నిశ్చయం వున్నా, ఆయనను అడిగే ధైర్యం ఎవ్వరికీ లేదు. ఆయన యెదుట నిలవడానికే భయం చాలా మందికి.

## 5

గవర్నరు వెన్‌లక్ ప్రభువు తన సిబ్బందితో కూడా ఒక ప్రత్యేక రైలుబండిమీద విజయనగరానికి విజయం చేశారు. ఆయనను చూడడానికి చుట్టుప్రక్కల గ్రామాలనుంచి కూడా జాతరకు వచ్చినట్లు జనం తండోపతండంగా వచ్చారు.

గవర్నరుగారి వూరేగింపునకు నిర్ణయింప బడిన రోడ్లకు రెండు ప్రక్కలా దడి కట్టినట్టు వాళ్లు క్రిక్కిరిసి నిలిచి, ఆయన కోచిలో వెళ్తూవుండగా, దేవతామూర్తి అనే భావం కలిగి, నమస్కారాలు పెట్టారు. ఆయన చిరునవ్వుతో వాటిని అందుకుంటూ ఆ ఘనస్వాగతానికి ఎక్కువగా సంతోషించారు.

ఊరేగింపు అయిన తరవాత గవర్నరుగారిని ప్రభువులు కోటలోనికి తీసుకొని వెళ్ళి అద్భుతంగా అలంకరింపబడిన మోతీమహాలులో గొప్పగా గౌరవించి స్వాగతపత్రం సమర్పించారు.

తరువాత ముఖ్యులైన శ్రీ రామావతారం గారు మున్నగు విద్యాధికులకు పరిచయం చేయబడ్డారు గవర్నరుగారు. ఆవిధంగా పరిచయ భాగ్యాన్ని పొందగలిగినవారు అయిదారుగురి కంటె యెక్కువమంది లేరు.

ఆ మర్నాడు పూలతోటలో గవర్నరు గారికి గొప్ప విందు చెయ్యబడినది. దానికి నూరుమందికి పైగా ప్రముఖులూ, రాజబంధువులూ, ఉద్యోగస్థులూ ఆహ్వానింప బడ్డారు.

ఆ విందుకు ముందుగానే ప్రభువులు గవర్నరుగారి చేతికి ఒక ప్రోగ్రాము కాగితం అందించారు. దాన్ని ఆయన చూసుకుని 'మాకు మీరు పంపించిన ఒరిజినల్

## మగవాడు

భర్తను చేతితో లేపుతూ యిలా అందొక యిల్లాలు:

"ఏమండీ! మీకేమీ వినిపించ లేదూ?

"అప్పుడే. తప్పకుండా దొంగలై వుంటారు" అంటూ అతను మంచం దిగి వెళ్ళబోతూంటే భార్య యిలా అంది:

"ఏమండీ! జాగ్రత్తండీ! ఏమీ అఘాయిత్యం చేయకండి. ఇంతకీ మీరేం చేద్దామనుకుంటున్నారు?"

"పడక గది తలుపులు తాళం వేస్తాను" అన్నాడు భర్త.

గ్రంథాలయంలో కంటే యిందులో ఒకటి ఎక్కువగా వున్నట్టు తోస్తున్నదే. బహుశా యిది యీ పడమిలోనూ చేర్చబడి వుంటుంది" అని నవ్వుతూ అన్నారు.

ప్రక్కనే వున్న రామావతారంగారు వెంటనే అందుకుని "చిత్తం, చిత్తం. తమరు ఊహించినది వాస్తవం. ఒక్క అయిటం మాత్రం యిందులో అదనంగా చేర్చబడింది. దాన్ని గవర్నరు ప్రభువులు ఆమోదిస్తారనే దృష్టితోనే చేర్చాము. ఇక్కడ స్వార్థత్యాగి, దేశసేవాపరుడూ, ఉదారుడూ, ఉత్తముడూ అయిన పెద్ది — రామమూర్తిసెట్టి అనే వర్తకుడు ఉన్నాడు. అతనికి తమరియెడల హాయిలేని భక్తిగౌరవాలు! ప్రభువులు ఈ వూరికి విజయం చేస్తున్నారని తెలిసి, తమ పేరట సార్వజనుల ఉపయోగార్థం ఒక గ్రంథాలయాన్ని పబ్లిక్ పార్కులో ఈ మధ్యనే నిర్మించాడు. దానికి ప్రారంభోత్సవం తమరు చెయ్యాలని అతను మిక్కిలి ఆశపడుతున్నాడు. తమరు మా సాహసానికి క్షమించి, ఆ గ్రంథాలయాన్ని ప్రారంభించగలిగితే మేమంతా ధన్యుల మౌతాము. తర్వాత ప్రభువుల చిత్తం; అతని భాగ్యం!" అని మనవి చేశారు.

"ఓహో! అలాగా! అయితే దానికి మా అభ్యంతరం యేమాత్రమూ లేదు" అని గవర్నరుగారు తమ అంగీకారాన్ని తెల్పారు.

విందూ, దానికి అనుబంధమైన సన్మానాలూ, ఉపన్యాసమూ అయ్యాక గవర్నరుగారి కారు పార్కులోకి మళ్ళినది; మహారాజులుంగారూ, రామావతారంగారూ కూడా ఆయన వెంట ఉన్నారు—

పార్కులో చెరువు పడమటివైపున క్రొత్తగా నిర్మింపబడిన 'వెన్‌లక్ గ్రంథాలయం' చాలా చక్కగా అలంకరింపబడినది. ఆ భవనపు ఆవరణ ద్వారం దగ్గర స్వాగత తోరణాలు ఆంగ్లభాషలోనూ, ఆంధ్రంలోనూ రెపరెపలాడుతూ ప్రకాశిస్తున్నాయి.

అక్కడనే రామమూర్తి సెట్టిగారు ఆప్తులతోనూ, మిత్రులతోనూ గవర్నరుగారి రాకను ఎదురు చూస్తూ నిలిచి వున్నారు. ఇంతలో గవర్నరుగారూ, ప్రభువులూ, రామావతారం గారూ కారులు దిగి, స్వాగత తోరణాన్ని సమీపించారు.

రామమూర్తి సెట్టిగారు ముకుళిత హస్తాలతో ఎదురుగా రాగా రామావతారంగారు ఆయన్ని గవర్నరుగారికి పరిచయం చేశారు. గవర్నరుగారు మందహాసంతో రామమూర్తి సెట్టిగారికి షేక్‌హాండు చేశారు. ఆ గౌరవానికి సెట్టిగారు పొంగిపోయారు.

తర్వాత ఆయన గవర్నరుగారి ప్రక్కగానే నడుస్తూ భవనద్వారం దగ్గరకి ఆయనను తీసుకువచ్చారు.

గవర్నరుగారు భవనద్వారానికి అడ్డంగా కట్టివున్న రిబ్బనును కత్తిరించి లోపల అడుగు పెట్టిన వెంటనే సెట్టిగారు ఆయన మెడలో పూలమాల వేసి, లోపలకు తోడ్కొని వెళ్ళారు.

తర్వాత అందరూ కూర్చున్న తర్వాత స్వాగతపత్రం చదివారు. అందులో గవర్నరు ప్రభువు చేసిన, చేస్తూవున్న కార్యాలన్నీ కీర్తించబడినవి. గవర్నరుగారూ చాలా సంతోషించి, రామమూర్తిసెట్టిగారి గుణగణాలను పొగడుతూ, పౌరుల శ్రేయస్సు కోరి, ఆయన స్థాపించిన యీ గ్రంథాలయం దినదినాభివృద్ధి పొందాలని దీవించారు.

రామమూర్తి సెట్టిగారి ఆనందానికి హద్దు లేకపోయింది.

కేవలం గవర్నరుగారి కరస్పర్శకోసమూ, సాధారణ పరిచయం కోసమూ తహతహలాడిన సెట్టిగారికి — అంతకంటే ఎన్నో రెట్లు అధిక గౌరవమే కలిగినది. గవర్నరుగారు సెట్టిగారిని కొనియాడినట్లు మరెవ్వరినీ కొనియాడి వుండలేదు.

ఇది సుమారు అరవైయేళ్ళ క్రిందట జరిగిన సంఘటన! ఆ వెన్‌లక్ లైబ్రరీ యిప్పటికీ శిథిలం కాకుండా మునిసిపాలిటీ వారి ఆధ్వర్యం క్రింద నడుస్తూనే వున్నది. ★

# సుబ్బన్న తాత

★

(21 వ పేజీ తరువాయి)

తెల్లవారేటప్పటికి సుబ్బన్న తాత కోసం ఊళ్ళో పిల్లలంతా మిఠాయి గంప చుట్టూ మూసుకున్నట్టు అక్కడే గుమిగూడే వాళ్ళు. వాళ్ళకి ఎన్నో పద్యాలూ, కథలూ, పాటలూ చెప్పేవాడు. అన్ని కథలు చెప్పించుకున్నా చివరికి ఒక బహుమతి యిచ్చేవాడు. ప్రతి పిల్లడినీ, పిల్లనీ ఒళ్ళోకి తీసుకుని బుగ్గ మీద తన గడ్డంతో రాసి ముద్దు పెట్టుకునేవాడు. ఆయన నెరసిన గడ్డం ఇనప మేకులాగా గుచ్చుకుంటుంటే "ఛీ తాతయ్యా" అని ఆయన మొహాన్ని బుల్లి చేతుల్లో పిసుక్కొని పెద్దపెట్టున పిల్లలు పారిపోయేవాళ్ళు. పసిపిల్లల్లో ఆయన ఒకడై కలిసిపోయేవాడు.

ఒక రోజున జోరున వాన రాత్రినుంచీ ఎడతెరిపి లేకుండా కురుస్తోంది. సుబ్బన్న తాత వొంట్లో బద్ధకంగా వున్నా లేచి తెగించుకుని బయలుదేరాడు. ఏ రోజు తాత బయలుదేరకపోతే ఆ రోజు ఇంట్లో అందరికీ ఉపవాసమే. అందుకే తాత చేతికర్ర ఊతగా, ఓ చేతులో గొడుగుతో బయలుదేరాడు, బ్రహ్మాండం బద్దలయే ఉరుములూ, కళ్ళు మిరుమిట్లుగొలిపే మెరుపులూ, చెట్లు కొమ్మల్ని ఫెళ ఫెళా విరిచేస్తున్న పెనుగాలీ. బురద వల్ల ఇక్కడ కాలు జారితే ఎంత దూరం జారిపోయింది. వానలో నానుతున్న కాళ్ళతో తడబడుతూ తాత అడుగులు వేశాడు. గాలికి తట్టుకోలేక తూలిపోయాడు. కాలు జారి నేలమీద పడిపోయాడు.

తాత ఇక లేవలేదు. పక్షవాతం సుబ్బన్న తాత జీవితానికి మంగళగీతం పాడింది. ఆ నాటి వేళలో దగ్గర బంధు వొకాయన్ని దగ్గరికి పిలిచి సుబ్బన్న తాత "నన్ను పేట శ్మశానంలో దహనం చెయ్యండి" అని చివరి కోరిక విన్నవించాడు! పిల్లల నవ్వూ, పిల్లల పెళ్ళి, వాళ్ళ ముందుగతి యిదేమీ తాతని బాధించలేదు కాబోలు. మరణ శయ్యమీద కూడా ముఖంలో తేజస్సు, పెదవులపైన చిరునవ్వూ చెక్కు చెదరలేదు! అంత నిర్భయంగా చిరునవ్వుతో మరణించటం, అంత నిశ్చింతగా నిష్క్రమించటం ఈ లోకంలో ఎందరికి చేతనవుతుంది? ★

Edited, Printed and Published by
NARLA VENKATESWAR RAO
at the "Indian Express" Press,
Old Madras Club Compound
"Clubhouse," Mount Road, Madras